క్లుప్తంగా

పాఠశాల ఏర్పాటుపై కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో లక్ష్మీనగరం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సీఎస్‌ఐ పాఠశాల అర్ధాంతరంగా మూసి వేయడంతో పిల్లలను గ్రామంలో పాఠశాల లేక ఆర్థిక భారం అయ్యినప్పటికీ ప్రైవేట్ పాఠశాలలకు పంపుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు.
స్పందించిన కలెక్టర్ డీఈఓకు పాఠశాలను పునఃప్రారంభించాలని ఆదేశించారు. దీంతో డీఈఓ వెంటనే పాఠశాలకు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేసి నేటి నుంచి పాఠశాల ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు ఎంఈఓ తెలిపారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపాడు: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద పెరిగే అవకాశాలున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రానికి గోదావరి వరద మరింత పెరిగే అవకాశాలున్నందున పశువుల కాపరులు, రైతులు గోదావరి వరద ప్రాంతాలకు వెళ్లొద్దని సూచించారు.

రోడ్లు, బ్రిడ్జిలను నిర్మించాలి

గుండాల: అకాల వర్షాలకు కోతకు గురైన రోడ్లు, దెబ్బతిన్న బ్రిడ్జిలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పంటలు పూర్తిగా దెబ్బతిని అన్నదాతకు కన్నీరు మిగిల్చాయని, వెంటనే సర్వేలు నిర్వహించి ఆయా పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మతులు చేపట్టాలని పుణ్యపువాగు, దయ్యాలవాగు, కిన్నెరసాని వద్ద హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు.


వైద్య బృందాలను గ్రామాలకు పంపాలి

చర్ల: మండల వ్యాప్తంగా విష జ్వరాలు ప్రబలి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక వైద్య బృందాలను గ్రామాల్లోకి పంపించి గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వరాలను అదుపు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాల బారిన పడిన కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పామూరు బాలాజీ, బందెల చంటి, సమ్మక్క, ఊడుగుల చార్వాణి, వరదల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తూము మరమ్మతులు చేపట్టాలి

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం గ్రామంలోని సెంటర్‌లో గల తూము దగ్గర చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు వెళ్లడం లేదని వెంటనే తూము మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి మాధవికి తెలిపారు. ఈ సందర్భంగా మరమ్మతులు చేపడతానని హామీ ఇచ్చారు.

డ్వాక్రా రుణాలు మాఫీ చేయాలి



మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి

దుమ్ముగూడెం: రైతులతో పాటు డ్వాక్రా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డి. సీతామాలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం యలమంచి సీతారామయ్య భవనంలో ఐద్వా మండల మహాసభను మాజీ సర్పంచ్ పూనేం కనకదుర్గ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈనెల 12న జరిగే ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. లీలావతి, మచ్చా రామదేవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గౌతమి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు మిడియం జయ, మడివి విజయలక్ష్మి, శ్వేత, అలివేలి, మడకం లక్ష్మి, కొమరం భద్రమ్మ, నాగమణి, సోయం సావిత్రి, సోంది కమల, సుభద్ర, జ్యోతి, సంధ్య, సుశీల, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ది సుస్థిర స్థానం

ప్రజల గుండెల్లో వైఎస్సార్‌కి సుస్థిరస్థానం ఉంటుందని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ములకలపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ, నాయకులు



దుమ్ముగూడెంలో..



అశ్వారావుపేట: రింగ్ సెంటర్‌లో..



భద్రాచలం: నివాళులర్పిస్తున్న నాయకులు



పినపాక: బయ్యారం గ్రామంలో..



మణుగూరు రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



చర్లలో..



చంద్రుగొండలో..



అన్నపురెడ్డిపల్లిలో..



దమ్మపేటలో..



బూర్గంపాడు: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు



గుండాలలో..

ముంపు ప్రాంతాల్లో రేగా పర్యటన



తడిసిన బియ్యాన్ని పరిశీలిస్తున్న కాంతారావు

మణుగూరు రూరల్: మండల వ్యాప్తంగా వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ముంపు బాధితులను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ గోడును మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు విన్నవించుకున్నారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి సాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశం నర్సింహారావు, కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, ముద్దంగుల కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై పడిన వృక్షం



చర్ల: మండలంలోని ఆర్ కొత్తగూడెంలో గల భద్రాచలం–చర్ల ప్రధాన రహదారిపై సోమవారం భారీ వృక్షం విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సుమారు రెండున్నర గంటల పాటు రెండు వైపులా ట్రాఫిక్ స్థంభించింది. స్థానికులు, పంచాయతీ సిబ్బంది, పోలీసులు ఈ వృక్షాన్ని తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



అన్నపురెడ్డిపల్లి: విద్యార్థులకు వైద్య పరీక్షలు



మణుగూరు రూరల్: పరీక్షలు చేస్తున్న వైద్యులు

అన్నపురెడ్డిపల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల కళాశాల, గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఆమె విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. హెచ్ఈఓ రాంప్రసాద్, హెచ్ఎస్ ప్రకాశరావు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వే ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. డిప్యూటీ ఆఫీస్ ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, పీహెచ్ఎన్ సత్తెమ్మ తదితరులు ఉన్నారు.

చర్ల: మండలంలోని లింగాపురంపాడులో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై ఆరా తీశారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలపై వివరించారు.

కరకగూడెం: మండలంలోని పద్మాపురం, చింతల గుంపు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కారం మధు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామాల్లో చైతన్య పరిచి నిల్వ నీటిని సిబ్బందితో పారబోయించారు. హెచ్ఈఓ పోలెబోయిన క్రిష్ణయ్య, నర్సింహారావు, క్రిష్ణ, ఉన్నారు.



చర్ల: లింగాపురంపాడులో..



కరకగూడెంలో..

గుంతలు పూడ్చివేత



గుంతను పూడ్చుతున్న రంజిత్

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని కూనవరం రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతుండగా పట్టణానికి చెందిన రంజిత్‌నాయక్ తన సొంత ఖర్చులతో సోమవారం గుంతలను పూడ్చివేశాడు. ఈ సందర్భంగా రంజిత్‌ను పట్టణ వాసులు పలువురు అభినందించారు.

ఆహార పొట్లాలు అందజేత

మణుగూరు టౌన్: ముంపు ప్రాంతాల్లో 14 టైర్స్ లారీ అసోసియేషన్ సభ్యులు పర్యటించి ఆదర్శనగర్‌లో ఆహార పొట్లాలు అందజేశారు. సుందరయ్యనగర్‌లో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాత పోలీస్‌లైన్ వీధిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా టిఫిన్లు, తాగునీరు ఏర్పాటు చేయగా, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు అందజేశారు.

వితరణ



బియ్యం, సరుకులు అందజేస్తున్న నాయకులు

అశ్వారావుపేటరూరల్: వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాటం చిట్టియ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మడకం వీర్రాజు బియ్యంతోపాటు నిత్యావసరాలు, కూరగాయాలు వితరణగా అందజేశారు. సత్యవతి, పరిటాల సందీప్, రాము పాల్గొన్నారు.
ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా మండలంలోని మెద్దులమడ గ్రామ పంచాయతీ పెద్ద మిద్దె గ్రామంలో గొత్తికోయ కుటుంబాలకు సోమవారం సరుకులు, బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. జనసేన నియోజకవర్గ డేగల రాము, నాయకులు ముయ్యబోయిన ఉమాదేవి, వినోద్‌కుమార్, రామకృష్ణ, బాబీ, క్రాంతికుమార్, సాయి, వంశీ ఉన్నారు. అశ్వారావుపేటలోని అమ్మసేవా సదనంలో అన్నదానం చేశారు.

పరిహారం అందించేందుకు కృషి..

- ముంపు ప్రాంతాల పర్యటనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్: వరద బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించే కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసానిచ్చారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ముంపునకు గురైన ప్రాంతాలనున సోమవారం ఆయన పరిశీలించారు. అంతకుముందు అధికారులతో ప్రజాభవన్‌లో సమావేశమయ్యారు. సంబంధిత అధికారులను పనులు చేపట్టాలని నిర్లక్ష్యం చేయొద్దని వరదలు తగ్గిన వెంటనే కాల్వల్లో పూడికతీత తీయిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. అవసరమైన అన్ని గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యులు వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. వరద నీరు తాగి మునిగి మృత్యువాత పడిన నందికొళ్ల రాము(29) తల్లి రత్నమ్మకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలను కలిసి అధైర్యపడొద్దని పరిహారం అందించేందుకు కృషి చేస్తానని, ముంపునకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ, నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడిబాబు, సుబ్బారెడ్డి, గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేశ్, వీరంకి వెంకట్రావ్, రవీందర్, మహబూబ్, పాతూరి వెంకన్న, తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.

అశ్వాపురం: భారీ వర్షాలతో వరదతో నష్టపోయిన వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో వరద ముంపు ప్రాంతాలలో సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. మొండికుంటలో తుమ్మలచెరువు అలుగు ఉధృతికి నీట మునిగిన వరి పొలాలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ వరప్రసాద్, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, వెంకటరెడ్డి, తూము వీరరాఘవులు, ఆవుల రవి, రాగం మల్లయ్య, సురకంటి వెంకరమణారెడ్డి, సామకూరి వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు..

- ఎమ్మెల్యే వెంకట్రావు



బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

భద్రాచలంఅర్బన్: ఏరియా ఆస్పత్రికి వైద్యం నిమిత్తం ఎంతో మంది ఆదివాసీ, పేద ప్రజలు చికిత్స పొందేందుకు వస్తుంటారని, వారికి వైద్యం అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించొద్దని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలం ప్రభుత్వాస్పత్రిని ఆయన సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన రోగులను ఆయన ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ... సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని, పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ, భద్రాచలం ఈవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సంయమనం పాటిస్తే సౌకర్యాలు కల్పిస్తా

- ఎమ్మెల్యే ఆదినారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

చంద్రుగొండ: సంయమనం పాటిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తానని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. మండలకేంద్రం శివారు తిప్పనపల్లి వాగు సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఇళ్లు కురుస్తున్నాయని తాగునీటి సదుపాయం, అంతర్గత రోడ్లు లేవని వాపోయారు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, నాయకులు భోజ్యానాయక్, కృష్ణారెడ్డి, బొర్రా సురేష్, ఫజల్‌భక్ష్, గోవిందరెడ్డి ఉన్నారు.

వైద్య సిబ్బంది తీరుపై అసహనం..

ములకలపల్లి: ప్రజలు చికిత్సకోసం పీహెచ్‌సీకి వస్తే వైద్యులే అందుబాటులో లేకపోతే వైద్యం ఎలా అందుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అసహనం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని మంగపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనారోగ్యంలో రెండు రోజులుగా డాక్టర్ రావడంలేదని తెలిసి, డీఎంఅండ్‌హెచ్ఓ భాస్కర్‌నాయక్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే డిప్టేషన్‌పై మరో వైద్యుని ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగుల రిజిష్టర్ పరిశీలించి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మందులు కూడా ఇవ్వడంలేదని రోగులు తెలుపడంతో, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచుతామని ఎమ్మెల్యే రోగులకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ కళాశాలను సందర్శించి మరమ్మతు పనులను పరిశీలించారు.

నిర్లక్ష్యం వద్దు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే జారె అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో పారిశుద్ధ్యం సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఇంచార్జ్ ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరును కాపాడాలంటూ దీక్ష

మణుగూరు రూరల్: వరద ముంపును మణుగూరు ప్రాంతాన్ని కాపాడాలంటూ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలెం కోటి సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సేవ్ మణుగూరు పేరుతో 48గంటల దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఆదివాసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, నాయకులు వట్టం నారాయణదొర, గొగ్గల రామకృష్ణ దొర, కురసం సారయ్య, వర్సా శ్రీనివాస్, పడిగ నారాయణ, కుంజా దుర్గ, బోయిళ్ల వెంకటేశ్వర్లు, కొమరం సైదులు, మడకం శ్రీను మద్దతు తెలిపారు.

మణుగూరు టౌన్: మేదరబస్తీ పూర్తిగా మునిగిపోయినా నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని, ఇంత వరకు మున్సిపల్ కమిషనర్ మా వైపు కూడా చూడలేదంటూ గ్రామస్తులు సోమవారం రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో సమాచారం తెలుసుకున్న ఎస్సై మేడ ప్రసాద్ ఆందోళనకారులకు నచ్చజెప్పి వెనక్కి పంపారు.

పునరావాస కేంద్రం సందర్శన

మణుగూరు రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని టీడీపీ నాయకులు సోమవారం సందర్శించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, వట్టం నారాయణదొర, లోకేష్, యార్లగడ్డ రాజా, అబ్దుల్ నభి, ఉమాకర్, పూర్ణ, సుమేష్, వెంకట్ రాజా తదితనేలే పాల్గొన్నారు.

ముంపు నివాసాల, జీవాల వివరాలు సేకరణ



మణుగూరుటౌన్: వివరాలు సేకరిస్తున్న అధికారులు



బూర్గంపాడు: పంటలు పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్: ముంపునకు గురైన ప్రాంతాల్లో ఇంటి వివరాలు, ముంపు బాధిత వివరాలు సేకరిస్తున్నారు. తహసీల్దార్ రాఘవరెడ్డి అధికారులను ఆదేశించడంతో ఉదయం నుంచి వివరాల సేకరణలో కింది స్థాయి అధికారులు నిమగ్నమయ్యారు.

జీవాల వివరాలు..

మండలంలోని తిరుమలాపురం 20 ఎకరాల పత్తి చేను ముంపునకు గురికాగా, కూనవరంలో ఓ రైతులు 20 గొర్రెలు నష్టపోయాడు. సమితిసింగారంలోని అరుంధతి నగర్‌లో 8 గొర్రెలు, రామానుజవరం వద్ద 11 మంది జాలర్ల పడవలు, వలలు, తెప్పలు కొట్టుకు పోగా, 87 కోళ్లు, 7 గేదెలు గల్లంతైనట్లు తెలిపారు.

పునరావాస కేంద్రాల్లో..

మధ్యాహ్నం జూనియర్ కాలేజీ సెంటర్ వద్ద 100 మందికి భోజనం ఏర్పాటు చేశామని, కొందరు ఇల్లు శుభ్రం చేసుకునే క్రమంలో భాగంగా రాకపోవడంతో ఆయా ప్రాంతాల్లో తిరిగి 350 మందికి భోజనం అందజేసినట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. జూనియర్ కాలేజీలో రాత్రి సమయంలో 180 మందికి భోజనం అందించామన్నారు.

పంటల పరిశీలన..

బూర్గంపాడు: భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలవరం, బూర్గంపాడు, నాగినేనిప్రోలు గ్రామాల్లో వరదలకు దెబ్బతిన్న పంటచేలను మండల వ్యవసాయ అధికారి శంకర్ పరిశీలించారు. పంటనష్టంపై ప్రాథమిక అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఏఈఓ ప్రసాద్, రైతు ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, రవీందర్ రెడ్డి, పవన్, దుప్పటి సురేష్ పాల్గొన్నారు.